# భారతీయ సాహితీ దిగ్గజం రవీంద్రనాథ్ టాగూర్

ఆధునిక సాహితీ చరిత్రలో అగ్రగణ్యుడు, ఆసియాఖండం నుండి సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందిన తొలి రచయిత, విశ్వకవిగా, గురుదేవ్ గా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భారత జాతి ఆణిముత్యం రవీంద్రనాథ్ టాగూర్. 1861 మే 7 న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో దేవేంద్రనాథ్ టాగూర్, శారదాదేవి దంపతులకు రవీంద్రనాథ్ టాగూర్ జన్మించారు. మంచి సాంప్రదాయ కుటుంబంలో జన్మించడం వలన రవీంద్రుడు చిన్నతనంలోనే రచనా వ్యాసంగంలోకి అడుగిడినాడు. రవీంద్రనాథ్ టాగూర్ బెంగాలీ భాషలో రాసిన కొన్ని భక్తి గీతాలను ఆంగ్లంలోకి అనువాదం చేశారు. ఆ కవితా సంపుటియే గీతాంజలి. ఈ కావ్య రచనకుగాను అతనికి 1913లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన నోబెల్ సాహిత్య పురస్కారం లభించింది. ఆ తరువాత గీతాంజలి అనేక ప్రపంచ భాషలలోకి అనువదింపబడినది. ప్రపంచ సాహిత్య చరిత్రలో ఇది ఒక అద్భుతమైన కావ్య సంపుటి. శ్రమ జీవన సౌందర్యాన్ని, స ృష్టియందు ప్రేమ భావాన్ని , ప్రక ృతి ఆరాధన ద్వారా దేవుడిని చేరుకోవడానికి మార్గాన్ని ఈ కావ్యం లోకానికి సందేశంగా అందించింది. 1915లో బ్రిటిష్ ప్రభుత్వం రవీంద్రుడి సాహిత్య సేవలకు గుర్తింపుగా నైట్ హుడ్ బిరుదును ప్రకటించింది. కానీ జలియన్ వాలాబాగ్ దురంతం వలన తీవ్రంగా కలత చెందిన ఠాగూర్ తనకిచ్చిన నైట్ హుడ్ బిరుదును తిరస్కరిస్తూ బ్రిటీష్ ప్రభుత్వ నియంత ృత్వాన్ని ఎండగట్టారు. బెంగాల్ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. సంస్క ృతీ సాహిత్య వికాసానికి విద్య బాగా దోహదపడుతుందని రవీంద్రనాథ్ విశ్వసించేవారు. గురుకుల విద్యా విధానంలో ప్రక ృతి మధ్య చదువు కొనసాగాలని ఆయన భావించేవారు. అందుకొరకై శాంతినికేతన్ ను స్థాపించి విద్యార్థుల కు బోధన చేశారు. ఇందులో క్రమశిక్షణతో కూడిన బోధనతో పాటు లలితకళల పట్ల కూడ అవగాహన కల్పించేవారు. ఆ తర్వాత ఇదే విశ్వభారతి విశ్వవిద్యాలయంగా ప్రపంచ ప్రఖ్యాతి పొందినది. గ్రామాలు అభివ ృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని భావించిన రవీంద్రనాథ్ టాగూర్ శ్రీ నికేతన్‌ను స్థాపించి గ్రామాల పునర్ని ర్మాణానికి కృషి చేశారు . రెండు దేశాలకు జాతీయ గీతాలను రచించిన మహా మేధావి టాగూర్. భారత జాతీయ గీతం జనగణమన, బంగ్లాదేశ్ జాతీయ గీతం అమర్ సోనార్ బంగ్లా రవీంద్రుని రచనలే. గోరా, ధాక్ ఘర్, ఛండాలిక, కచదేవయాని, ఘరే బైరే మొదలైనవి ఈయన రచనలలో ముఖ్యమైనవి. ప్రపంచ దేశాలు పర్యటిస్తూ భారదేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పిన మహానుభావుడు రవీంద్రుడు. చిత్రకళ, సంగీతం అంటే ఆయనకు చాలా ఇష్టం. రవీంద్రుడు గీసిన చిత్రాలు వివిధ నగరాలలో ప్రదర్శింపబడ్డాయి. మాత ృదేశ భక్తి కలిగిన రవీంద్రుడి జీవిత ప్రభావం తనపై ఎక్కువగా ఉన్నదని భారత దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చెప్పేవారు. వందేమాతర గీతాన్ని రచించిన బంకించంద్ర చటర్జీ రవీంద్రుడి రచన నైపుణ్యాన్ని ఎంతగానో మెచ్చుకొన్నారు. కవిగా, నవలా రచయితగా, విమర్శకుడిగా, నాటక రచయితగా, చిత్రకారుడుగా, గాయకుడుగా, స్వరకర్తగా, విద్యావేత్తగా, కథకుడిగా, సాంఘిక సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాపాటవాలు కలిగిన రవీంద్రనాథ్ టాగూర్ 1941 ఆగస్టు 7 న పరమ పదించారు.



Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

**కందుకూరి భాస్కర్**
**9703487088**